గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు

ప్రచురణ
ఐనోను ప్రార్థనా మందిరము

వార్షిక విరాళం : రూ. 200/-
విడి ప్రతి : రూ.35/-

# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక

సెప్టెంబర్-అక్టోబర్ 2022

## నీ మార్గము సముద్రములో నుండెను.
## నీ త్రోవలు మహా జలములలో ఉండెను.

కీర్తనలు 77:19





# సంపాదకీయం

## సంతృప్తి

సంతృప్తి పదం కన్న , అసంతృప్తి అను పదమే ఏక్కువగా మనము వింటుంటాము, వినడము కన్నా చూస్తుంటాము. మానవుని ఆశ దురాశగా మారడము ఒక కారణమైతే, కొన్నిసార్లు ఆశ ఎక్కువ కాలము తీరకపోవడము కూడ ఒక కారణము. అయితే రెండు సంధర్బాలలో ఆత్మీయముగా మనకు కొదువగా ఉండేవి వేరు, మెదటిది దురాశ, అన్నీ మనకే కావాలి అంత మనదై ఉండాలి అని అనుకోవడం ఇది మనలో మనకు లేకపావడము వలన దేవునికి వ్యతీరేకముగా నడవడము మొదలవుతుంది, సౌలుకి ఇవ్వబడిన రాజ్యము తను పోగొట్టుకున్నాడు, కాని దేవునికి వ్యతీరేకముగా వెళ్లి రాజ్యమును దక్కించుకొవాలనుకున్నాడు, కాని అది జరగలేదు, తన ప్రాణమును పాగొట్టుకున్నాడు, దురాశ, అసంతృప్తి తన సొంత అల్లుడని కూడ చంపచూశాడు. రెండవది ఆశ ఎక్కువ కాలము నెరవేరక పోవడము, ఇది ఓర్పు లేకపావడము వలన, సహనము కలిగి ఉండకపోవడము వలన, ఇశ్రయేలు ప్రజలు ఆహారము, నీటిని గురించి. సణగటము గొణగటము మనము లేఖనములో చూస్తాము, వారు పొందబోయే వాగ్దన భుమి పాలు తెనేలు ప్రవహించే దేశము వారు చూడలేకపోయరు. తద్వరా పొందలేకపోయరు. ఆశకి ఓర్పు ప్రార్దన తోడు అవసరము, దురాశకి ఏది తోడు రాదు ఉండకుడదు నీవు నేను కూడా,.

గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
ఐనోను ప్రార్థనా మందిరము

సంపుటి -6 సంచిక-5

సెప్టెంబర్-అక్టోబర్ 2022

గౌరవ సంపాదకులు

రెవ. డా॥ వేజండ్ల నాగేశ్వరరావు

సంపాదకులు

సహో. నత్తల శశిభూషణరావు

ప్రచురణ

ఐనోను చర్చి, హైదరాబాద్

వార్షిక చందా - రూ. 200/-

**Printed and Published by**
Bro V.Vijaya Sudhaker
on behalf of Aenon Church,
Hyderabad , Plot no.469 ,
Dr YSR Enclave Colony,
Neknampur, Puppalguda,
Rajendra Nagar (Md), R.R. Dist.
Hyderabad - 500 089. T.S.

You can send your subscriptions donations to this account
Truevine Ministries
Indianoverseas Bank, Srinagar Colony,
AC. No. 189001000001433
IFSC Code : IOBA0001890

"సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" మార్కు 16 : 15



# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక



నీ పొరుగువాడు ఎవడు? 2
- డా॥ వేజండ్ల నాగేశ్వరరావు

పాపమునకు కారణములు 6
- డా॥ వి. రాజు

క్రీస్తు ఇచ్చు స్వాతంత్ర్యము 10
సహో. సువర్ణ రాజు

తండ్రిప్రేమించిన తనయుడు 15
-పాస్టర్. ప్రభాకర్

పరిశుద్ధాత్మను పొందుడి 20
-పాస్టర్ పి. ఐజక్

లేయ 24
-సహో. వి. వి.చందర్

ఐగుప్తు నుండి ద్రాక్షవల్లి 27
-బ్రదర్ జాషువా

**Disclaimer**
Siluva Needa may not agree in part or in full , with the views expressed by the writers.

సిలువ నీడ పత్రిక Online లో చదువుటకు ఇప్పుడు మన website: www.aenonchurch.org లో login అవ్వండి

All the readers, you can write to us of how you are spiritually benefitted by the messages published. We would like to mention that in the next edition. You can also send your prayer requests, witnesses to the church address. We thank our loving LORD and all the writers and supporting staff in helping us.



- పాస్టర్ వేజండ్ల నాగేశ్వరరావు

# నీ పొరుగువాడు ఎవడు?

ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమును బట్టి "సిలువనీడ" క్రైస్తవ ద్విమాస చదువరులకందరికి వందనములు తెలియజేయుచున్నాను.

ఈ యొుక్క శీర్షికలో మనము "నీ పొరుగువాడు ఎవడు?" అనే విషయాన్ని చదువుకుందాము. లూకా 10:29-37 వచనములు గమనిస్తే, ఒక ధర్మశాస్త్రోపదేశకుడు అడిగిన ప్రశ్నకు ప్రభువైన యేసు క్రీస్తులవారు చెప్పినటువంటి సమాధానమును గురించి తెలుసుకుంటున్నాము.

అయితే, లూకా 10:25-29 లో చెప్పబడిన ప్రకారము, 29వ వచనములో "పొరుగువాడు ఎవడు?" అని యేసుని అడిగినట్టుగా తెలియుచున్నది. అయితే, ప్రియ సంఘమా, ప్రియ సహోదరీ, సహోదరుడా, లూకా 10:30-36 గమనిస్తే, ఎవరు పొరుగువాడు తెలుసుకుందాము. ఎవరైతే అవసరంలో ఉన్న వ్యక్తికి, లేదా వ్యక్తులపై జాలిపడినవాడే మన పొరుగువాడని తెలుసుకొనుచున్నాము.

ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది అదే ఎందుకు?

దేవుని యొక్క లక్షణంఉన్నవాడు 'సమరయుడు' ఈ వాక్యభాగములో ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కినపుడు ఆ దొంగలు అతనిని కొట్టి కొనప్రాణముతో విడిచి వెళ్ళిపోయినట్లుగా గమనించగలము.

అయితే, ప్రియస్నేహితులారా, ఇక్కడ మనము ముగ్గురు (3) వ్యక్తులను గమనించగలుగుచున్నాము.

1 మొదటిగా - ఒక యాజకుడు

2. రెండవ అతను - లేవీయుడు

3. మూడవ అతను - సమరయుడు

ఇక్కడ ఈ ముగ్గురు వ్యక్తులను మనము చూడగలుగుచున్నాము.

అయితే మొదటవ్యక్తి : అనగా యాజకుడు చూచి ప్రక్కగా వెళ్ళిపోయినాడు. అతని యొుక్క యాజకధర్మం మరచి దెబ్బలు తిన్న వ్యక్తిని ఏమి పట్టించుకోకుండా వెళ్ళిపోయినట్లుగా తెలుసుకొనుచున్నాము.

రెండవ వ్యక్తి: లేవీయుడు ఈ వ్యక్తి లేవీగోత్రమునకు చెందినవాడుగాయున్నాడు. అనగా వీరు కూడ ధర్మశాస్త్రం తెలిసినవారుగాను, మంచి చెడులు బాగుగా తెలిసిన వారుగా కన్పిస్తున్నారు. అయినప్పటికి అతను కూడ ఆ చోటికి వచ్చి గాయపడిన మనుష్యని చూచి ప్రక్కగాపోయినట్లుగా తెలుసుకొనుచున్నాము.

అయితే చివరిగా సమరయుడు మూడోవ్యక్తిగా అదే దారిలో ప్రయాణమై వెళ్ళుచున్నట్లుగా తెలుసుకొనుచున్నాము. అయితే, దొంగల చేతిలో దెబ్బలు తిన్న వ్యక్తి పడియున్న చోటికి వచ్చి, అతనిని

చూచి, వెంటనే అతని మీద జాలిపడి దగ్గరకుపోయి, నూనెయు, ద్రాక్షారసము పోసి, ఆ గాయములకు కట్లుకట్టి, అతని వాహనము మీద ఎక్కించుకుని, ఒక పూట కూళ్లవాని ఇంటికి వెళ్లి దెబ్బలు తగిలిన వ్యక్తిని పరామర్శించినట్లుగా తెలుసుకొనుచున్నాము.

అంతేగాకుండ, మరుసటి రోజు రెండు దేనారాలు, అనగా ఆ రోజులలో ఇంచుమించు ఒక రూపాయి కావచ్చును. అని పరిశుద్ధగ్రంథములో వ్రాసియున్నది. అది అప్పటి లెక్క కావచ్చును, అది ఆ పూటకూళ్ళ వానికి ఇచ్చి గాయపడిన వ్యక్తిని, జాగ్రత్తగా చూడుము, లేదా పరామర్శించుము, ఇంకా ఏమైన ఖర్చు అయితే, మళ్లీవచ్చునప్పుడు ఇస్తానని, తీరుస్తానని, సమరయుడు పూటకూళ్లవానితో చెప్పి వెళ్లినట్లుగా తెలుసుకొను చున్నాము. ప్రియసహోదరీ, సహోదరుడా.

ఇక్కడ మనకు ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది. అదే, ఎవరు పొరుగువాడు?

ఈ ప్రశ్న యేసుక్రీస్తు ప్రభువులవారు ఆ ధర్మశాస్త్రోపదేశకుడిని అడిగినపుడు, ఆ వ్యక్తి చెప్పిన సమాధానం ఏమిటి? అనగా దొంగల చేతగాయపర్చబడిన వ్యక్తి మీద జాలిపడిన వాడేనని ఆ ధర్మశాస్త్రోపదేశకుడు బహు కోపి. యేసుక్రీస్తు ప్రభువులవారికి తెలిపినట్లుగా ఇక్కడ మనము తెలుసుకొనుచున్నాము.

అయితే, మళ్ళీ మనకు ఇక్కడ ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది, అదే ఎందుకు? అనేటువంటిది. అనగా, ఆ సమరయుడు దెబ్బలు తిన్న వ్యక్తి మీద జాలిపడి, సరమార్శించినాడు కాబట్టి, అనగా ఆ సమరయునికి యేసుక్రీస్తు యొక్క లేదా దేవుని యొక్క స్వభావము కలిగినవాడిగా యున్నాడు కాబట్టి సమరయుడు ప్రవర్తించిన మంచి లక్షణాల రీతిని బట్టి ఇతనికి దైవత్వలక్షణాలు కలిగినటువంటివానిగా ఇక్కడ తెలియుచున్నది.

అయితే ప్రియచదువరి యోనా 4:2 వచనములు, గమనించినట్లయితే మనము ఈ విషయ ములను గురించి తెలుసుకొనగలము, దేవుడు యోనా ద్వారా జాలిగలవాడనియు తెలుసుకొను చున్నాము. దేవుడు జాలిగలవాడని ప్రవక్తయైన యిర్మీయా ద్వారా తెలుసుకొనుచున్నాము. అలాగుననే, యోషయా ప్రవక్త 54:10 ప్రకారము గమనించినట్లయితే, దేవుని కృప విడిచిపోదని, మనకు సమాధానం కలుగజేయువిషయములో యెహోవా మనయందు జాలిపడునని తెలుసుకొనుచున్నామిక్కడ.

అయితే, ఒక ప్రశ్నవస్తుంది మనకు దేవుడు ఎవరియెడల జాలిపడుతున్నాడు?

కీర్తనలు 103:1 గమనిస్తే, తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలి పడును.కాబట్టి జాలి అనేది దేవునికి ఆయన బిడ్డల పట్ట ఎల్లపుడు ఉంటుందని తెలియుచున్నది. అలాగుననే యెషయా 49:3 మరియు యెషయా 55:7లలో గమనించి నట్లయితే శ్రమనొందిన తన జనుల యెడలను, అలాగుననే భక్తిహీనులు వారి దుష్టమార్గములని

విడిచిపెట్టి యెహోవా వైపు తిరిగిన యెడల క్షమించి, వారి మీద జాలిపడును అని తెలుసుకొనుచున్నాము. కాబట్టి, దేవుడు జాలిగలవాడని, ఆయన ప్రజలను ఎన్నడూ విడువడని ఇక్కడ తెలియుచున్నది.

యెషయా 14:1 మరియు యోవేలు 2:18 ప్రకారము యాకోబునందు జాలిపడును, అనగా దేవుడు ఎవరినైతే ఏర్పరచుకున్నాడో వారిపట్ల జాలిపడునని వాక్యముద్వారా తెలుసుకొనుచున్నాము. అయితే, యోవేలులో చెప్పబడినరీతిగా ఆయన ఎన్నుకున్న ప్రజలు, ఆయన ఎన్నుకున్న దేశము, స్థలము మీద జాలిపడునట్లుగా తెలుసుకొనుచున్నాము.

మళ్ళీ మనలో ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది. ఏమిటది? జాలిపడి ఏంచేస్తాడు? అన్నటువంటిది.

యిర్మీయా 33:26 గమనిస్తే నిశ్చయముగా యెహోవా జాలిపడి చెరలోనుండి విడిపించే వారని తెలుసుకొనుచున్నాము, అనగా దేవుడు జాలిపడుట ద్వారా ఆయన ప్రజలను చెరలో నుండి రప్పించును. మీకా 7:19 ప్రకారము దేవుడు జాలిపడుట ద్వారా మన దోషములను అణచివేయును, మన పాపములన్నిటిని సముద్రపు ఆగాధములో పడవేయును అని దేవుని వాక్యముద్వారా హెచ్చరింపబడుచున్నాము.

అయితే ప్రియ సహోదరీ, సహోదరుడా! క్రొత్త నిబంధన గ్రంథములో చూచినట్లయితే లూకా 10:29-37 ప్రకారము ఇక్కడ మనుష్యులు యెరూషలేము నుండి యెరికోపట్టణముకు ప్రయాణమైనట్లుగాను, దొంగల చేతికి చిక్కి దెబ్బలు తగిలి గాయపడినట్లుగా తెలియుచున్నది.

అయితే, యెరూషలేము ఎత్తు ప్రదేశములో యున్నట్లుగా తెలుసుకొనుచున్నాము. అనగా దేవుని ప్రేమించువారు, దేవుని ప్రజలు ఎప్పుడు దేవునిలాగానే ఉంటారనుటకు యెరూషలేము మనకు సాదృశ్యంగాను ఒక గురుతుగాను యున్నదని తెలియుచున్నది. అనగా దేవుని నమ్మిన కుమారులు, కుమార్తెలు అందరూ అంత ఎత్తుగాను ఉన్నతంగానుయుంటారని తెలియుచున్నది.

అయితే ఇలా ఎందుకు ఉంటారని మనకు ఒక ప్రశ్నకలుగుతుంది.

అయితే, ప్రియ సహోదరీ, సహోదరుడా

- యెరూషలేము దేవుని పట్టణము
- శాంతి పట్టణము, సమాధానపట్టణము
- అందును బట్టి దేవుని ప్రజలు ఆ రీతిగా యుంటారని తెలుసుకొనుచున్నాము.

అయితే, యెరికో పట్టణము చాలాపల్లంలో అనగా అగాధస్థలంలో దిగువ స్థానములో యున్న పట్టణం ఆనాటి కాలమాన పరిస్థితులను బట్టి ఆ పట్టణం తీర్పుపొందిన పట్టణముగా ఉందని తెలియుచున్నది. అంతేగాకుండా అది అగాధం లోతునకు చిహ్నంగా ఉంది, అనగా పాపమునకు సూచనగా కన్పిస్తుంది. అగాధం అనగా పాతాళమునకు గురుతుగాయుంది.

అయితే అలాంటి కొనప్రాణంతో యున్న వ్యక్తిని, సమరయుడు అనగా ఆ ప్రాంతంలో నీచాతినీచంగా చూచెటువంటి జాతికి సంబంధించిన వారుగా యుంటారు. అనగా వారు అంటరానివారుగా పరిగణించబడెవారని తెలియుచున్నది, ఆ వ్యక్తి, చావుకు దగ్గరగాయున్న వ్యక్తిని, పరామర్శించి సేవ చేసినట్టుగా తెలుసుకొనుచున్నాము. అనగా చావు అనగా రెండో మరణములోకి ప్రవేశించకుండా, తన యొక్క దేవుని లక్షణముద్వారా దెబ్బలు తిన్న వ్యక్తిని కాపాడి, పశ్చాతాపం కలిగించి, దేవుని మనిషిగా సేవలు అందించినట్లుగా గమనించ గలుగుచున్నాము.

మళ్ళీ మనలో ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది. ఏమటది?

- ఆ రండో మరణమునకు దగ్గరగా ఉన్నవారు ఎవరు?

- రక్షణ పొందనివారు, ఎవరు అనగా అన్యులు ఏం చేయాలి? సహాయం చేయాలి, ఎవరు చేయాలి?

ఎవరైతే రక్షణ సువార్త బోధిస్తారో వారు తప్పక సహాయం చేయాలి. నీ పొరుగువాడిని గుర్తించాలి? దేవుని పిలుపునందుకొని, అట్టివారికి సహాయం చేయాలి.

ఆ పొరుగువారు, మన ఇంటి ప్రక్కవారా? ఇంటి ఎదురుగా ఉన్నవారా? వారే రెండో మరణానికి గురికాబోయే అన్యులు.

యోహాను 21:15 గమనిస్తే యేసుక్రీస్తు పేతురును ప్రశ్నిస్తాడు, నన్ను ప్రేమిస్తున్నావని ఒకటోసారి, రెండవసారి, మూడవసారి అనినపుడు పేతురు అవును ప్రభువా, అనగా అప్పుడు

- యేసు క్రీస్తు ప్రభువు చెప్పిన రీతిగా

- మొదటిగా నా గొఱ్ఱెలను మేపుము

- రెండవదిగా నా గొఱ్ఱెలను కాయుము

- మూడవదిగా నా గొఱ్ఱెలను మేపుము

యెహెజ్కేలు 34:15 గమనిస్తే వాటికి మేతపెట్టి బలపరచినట్లుగాను, తప్పిపోయిన దానిని సంఘములోకి తోలుకొని వచ్చినట్లుగాను, వెదకి సంఘములోకి నడిపించినట్లుగా తెలియుచున్నది. వాక్యమనే ఆత్మీయ ఆహారం ఇచ్చి బలపరచాలని తెలుసుకొనుచున్నాము.

అయితే, మన పొరుగువానిని గుర్తించారా? వారే అన్యులు, వారిని రక్షణలోనికి నడిపించాలి. రెండోమరణము నుండి కాపాడువారుగా యుండాలి.

కొలస్సీ 3:12 ప్రకారము పరిశుద్ధులు ప్రియులుగా యుండాలంటే జాలిగల మనస్సును ధరించాలి, అది లేకుంటే దేవునికి ప్రియులము కాలేము.

మళ్లీ ప్రశ్న ఉద్భవిస్తుంది. కాబట్టి మన పొరుగువాడు ఎవరు?

అనగా మనము ఎవరి మీద జాలిపడుతామో మనం వారికి పొరుగువారుగాయుంటాము. అలాగుననే, మన మీద జాలి ఎవరు పడతారో వారు మనకు పొరుగువారుగా యుంటారు. చివరిగా ప్రశ్న ఇప్పుడు నీ పొరుగువాడు ఎవరు?



- డా॥ వి. రాజు

# పాపమునకు కారణములు

**1. అపవాది**

లోకములో పాపముండుటకు కారణము అపవాది. అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి. అపవాది క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. 1 యోహాను 3:8 అపవాది ఆది స్త్రీ పురుషులను శోధించి పాపములో పడవేసెను. ఏదేను తోటలో అపవాది సర్పము రూపములో వచ్చి అవ్వను మోసగించెను. భూజంతువులలో సర్పము యుక్తిగలదైయుండెను. అది స్త్రీతో ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలమునైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా అని అడిగెను. అందుకు స్త్రీ ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును. అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలములనుగూర్చి దేవుడు మీరు చావ కుండునట్లు వాటిని తినకూడదనియు వాటి ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను. అందుకు సర్పము మీరు చావనే చావరు, ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడుననియు మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతల వలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదనియు కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను. అతడు కూడ తినెను. ఆ విధముగా ఆదాము అవ్వలు అపవాది మాయా తంత్రమును బట్టి దేవుని ఆజ్ఞను మీరి పాపము చేసి దేవుని సన్నిధి మరియు ఏదేను తోట నుండి గెంటివేయబడిరి. ఆది. 3:1-6

ఆది మొదలుకొని మనుష్యులందరు అపవాది శోధనలకు లొంగిపోయి పాపము చేయుచు వచ్చిరి. తమ్మును సృష్టించిన దేవునికి కాక తమ్మును పాపకూపములో పడవేసిన అపవాది సంబంధులుగా మిగిలిపోయిరి. యేసు ఇట్లు చెప్పెను. మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు. మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరు చున్నారు. ఆది నుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచిన వాడు కాడు, వాని యందు సత్యమేలేదు. వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును, వాడు అబద్దికుడును అబద్ధమునకు జనకుడు నైయున్నాడు. యోహాను 8:44

అపవాది యేసును కూడ శోధించెను. ఆయన నలుబది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను. అందుకాయన మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను. అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసికొనిపోయి దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము. ఆయన

నిన్ను గూర్చి తన దూతలకాజ్ఞాపించును. నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు అని వ్రాయబడి యున్నదని ఆయనతో చెప్పెను. అందుకు యేసు ప్రభువైన నీ దేవుని శోధింపవలదని మరియొకచోట వ్రాయబడియున్నదని వానితో చెప్పెను. మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి ఈలోకరాజ్యములన్నిటిని వాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా యేసు వానితో సాతానా పొమ్ము ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను. అంతట అపవాది ఆయనను విడిచిపోయెను. మత్తయి 4:1-11 యేసు సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను ఆయన పాపము లేనివాడుగా ఉండెను. హెబ్రీ 4:15

అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరిగులాడు చున్నాడు. 1 పేతురు 5:8 అపవాది ఎల్లప్పుడు మూడు విషయములలో శోధించును. శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము ఈ మూడును లోకములో ఉన్నవి. అందుచేతనే ఈ లోకమునైనను, లోకములో ఉన్న వాటినైనను ప్రేమింపకుడి అని చెప్పబడినది. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో ఉండదు. లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు. అవి లోక సంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును. 1 యోహాను 2:15

**2. హృదయపు దురాశ**

అపవాది దురాశ కలుగజేయును. అందువలన మనుష్యులు అపవాది యొక్కదురాశలు నెరవేర్చగోరుదురు. యోహాను 8:44. అంతేకాక ప్రతివాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశగర్భము ధరించి పాపమును కనగా పాపము పరిపక్వమై మరణమును కనును. యాకోబు 1:14-15. ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను. రోమా 1:24 దురాలోచనలు నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవదూషణలు హృదయ ములలో నుండియే వచ్చును. మత్తయి 15:19 ఏలయనగా హృదయము అన్నిటికంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది. దానిని గ్రహించుట కష్టము. యిర్మీయా 17:9. మనుష్యులు భయము విడిచి హృదయ పూర్వకముగా దుష్క్రియలను చేయుదురు. ప్రసంగి 8:11 నరుల హృదయము చెడుతనముతో నిండియున్నది. వారు బ్రదుకు కాలమంతయు వారి హృదయమందు వెఱ్ఱితనము ఉండును. తరువాత వారు మృతుల యొద్దకు పోవుదురు. ప్రసంగి 9:3 మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును జారత్వమును దొంగతనమును నరహత్యలును, వ్యభిచారములును, లోభములును, చెడు తనములును, కృత్రిమమును, కామ

వికారములను, మత్సరమును, దేవ దూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే (హృదయము నుండియే) బయలు వెళ్లి మనుష్యులను అపవిత్రపరచును. మార్కు 7:21-23

ఒకని దుష్టహృదయము వానిని దేవుని విడిచి పోవునట్లు చేయును. అపోస్తలుడైన పౌలు సహోదరులారా, దేవుని విడిచి పోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడని హెచ్చరించెను. హెబ్రీ 3:12 వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులుగలవారును, అస్థిరులైన వారి మనస్సులను మరులుకొల్పుచు లోభత్వమునందు సాధకము చేయబడిన హృదయముగలవారిని గూర్చి పేతురు మాట్లాడెను. 2 పేతురు 2:14 నీ హృదయములో నుండి చెడుతనము కడిగి వేసుకొనుము అని దేవుడు తన ప్రజలను హెచ్చరించెను. యిర్మీయా 4:14

ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. రోమా 5:12

**3. శరీర సంబంధమైన మనస్సు**

శరీర సంబంధమైన మనస్సు పాపమునకు నడిపించును. శరీర సంబంధమైన మనస్సు మరణము, ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది. శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధియైయున్నది.

అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏమాత్రమును లోబడనేరదు. శరీర స్వభావముగలవారు దేవుని సంతోషపరచనేరరు. రోమా 8:5-8, పౌలు కొరింథీయులతో మీరింకను శరీర సంబంధులై యుండుట వలన ఇప్పుడును మీరు బలహీనులైయున్నారు అని మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీరసంబధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా? అని ప్రశ్నించెను. 1 కొరింథీ 3:2,3 శరీర సంబంధమైన మనస్సు ఊరక ఉప్పొంగచేయును. కొలస్సీ 2:18-19. మనుష్యుడు పాపమునకు అమ్మబడి శరీర సంబంధియైయున్నాడు. రోమా 7:14. శరీర సంబంధమైన నియమము మన అవయువములలో ఉండి, మన మనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు మన అవయవములలో నున్న పాపనియమమునకు మనలను చెరపట్టి లోబరచుకొనును. రోమా 8:23 శరీరకార్యములు స్పష్టమైయున్నది. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను దురాశలతోను, సిలువ వేయవలెను. ఆత్మానుసారముగా నడుచుకొనినయెడల శరీరేచ్ఛను నెరవేర్చుము. గలతి 5:116-24

ఆత్మ ద్వారా మనము పాపమును జయించ వచ్చును:

దేవుని ఆత్మ మనలో నివసించియున్న యెడల మనము ఆత్మ స్వభావము గలవారమే గాని శరీరస్వభావము గలవారము కాము. క్రీస్తు

మనలోఉన్న యెడల మనము ఆత్మస్వభావము గలవారమే గాని శరీరస్వభావము గలవారము కాము. క్రీస్తు మనలో ఉన్నయెడల మన శరీరము పాపవిషయమై మృతమైనదిగాని ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మమనలో నివసించిన యెడల మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును. రోమా 8:9-11. క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తీస్మము పొందితిమి. తండ్రిమహిమవలన క్రీస్తు మృతులలో నుండి యెలాగు లేపబడునో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొుక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మన మికను పాపమునకు దాసులముకాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము, చనిపోయినవాడు పాప విముక్తుడని తీర్పుపొందియున్నాడు. రోమా 6:3-7

## ఆరోగ్య శీర్షిక

### మడమ నొప్పి

మమూలుగా స్త్రీలలో చూసే ఇబ్బంది ఇది, ఎక్కువ సేపు నుంచుని ఉండటము, 40 ఏళ్ల వయస్సు దాటిన వాళ్లలో ఏక్కువగా చూస్తుంటాము

మడమ ఏముక క్రింద స్పర్ అన్ చిన్న ఏముక పెరగడము వలన కొద్ది మందిలో ఈ నొప్పి ఉంటుంది, చెప్పులు సరిగా లేకపోవడం (మెత్తగ ) కూడ ఈ మడమ నొప్పి రావచ్చు. కాల్షియం తక్కువగా ఉండటము, రూమాటాయిడ్ ఆర్త్రయిటిస్ లాంటివి మరి కొన్ని కారణలు కవచ్చును, ఏదైన కూడా నడవడనికి ఇబ్బందిగా ఉంటది కాబట్టి, వైద్యుని కలసి సరియైన పరీక్షలు చేయించుకుంటే మంచిది. కొన్ని రక్తపరీక్షల వలన మనకు ఏ విధమైన అనారోగ్యము ఉన్నదో అర్ధమువుతుంది, మందులు కాల్షియం, వంటి వాటి వల్ల లాభం ఉంటుంది, మేత్తటి చెప్పులు ధరించడం వల్ల చాలా ఉపశమనము కలుగుతుంది.

**- డా॥ వి.వి. చందర్**

-సహో. సువర్ణ రాజు

# క్రీస్తు ఇచ్చు స్వాతంత్ర్యము

ప్రియపాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామములో అందరికి శుభములు

ఎందరో మహానుభావులు త్యాగంచేసినవారు ఉద్యమాల ఫలితముగా నేడు మన భారతదేశం 75 సంవత్సరపు స్వాతంత్ర్య వేడుకలను ఘనముగా జరుపుకొనుచున్నాము.

సుమారు 200 సంవత్సరములు మన దేశమును ఏలిన ఆంగ్లేయులనుండి విముక్తి పొంది 1947సంవత్సరం ఆగష్టు 15 నుండి స్వేచ్ఛా, స్వాతంత్ర్యంతో మన ఇష్ట ప్రకారము నాయకులను ఎన్నుకొని ఎంతో సంతోషముతో స్వాతంత్ర్య ఫలములను నేడు అనుభవించు చున్నాము.

ఈ లోకములో శారీరక స్వాతంత్ర్యం ఎంత అవసరమో నిండానూరేళ్ళు మనశ్శాంతిగా జీవించాలంటే ఆత్మీయ స్వాతంత్ర్యం కూడా అంతే అవసరమైయున్నది. ఎందుకంటే సామెతలు 3:2 ప్రకారము మనశ్శాంతి ఉంటే ఆరోగ్యంగా ఉంటాము. ఆరోగ్యము ఉంటే దీర్ఘాయుష్షు ఉంటుందని దేవుని వాక్యం బోధిస్తుంది.

యెషయా 26:3 ప్రకారము మనశ్శాంతి కావాలంటే ఎవని మనస్సు నామీద ఆనుకొనునో వానిని పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.

అందుకే ప్రభువైన యేసు మత్తయి 11:28 ప్రకారము ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తజనులారా మీరు నాయొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగజేసెదను. నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడును, గనుక నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి. అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతిదొరుకును, మీ ప్రాణములకు విశ్రాంతి ఈ జీవితము వరకే కాదు గాని నిన్న నేడు, రేపు యుగయుగములు అనుగ్రహించు సామర్థ్యము కలిగిన దేవుడైయున్నాడు. ఆ సామర్థ్యము పొందుటకు ఫిలిప్పీ 2:5 ప్రకారము ప్రభువైన క్రీస్తు ఆయన

1. దేవుని స్వరూపాము కలిగిన వాడైనప్పటికి దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు.

2. మనుష్యుల పోలికగా ఈ లోకములో జన్మించాడు.

3. ఈ లోకములో దాసుని స్వరూపము ధరించాడు.

4. తన్ను తాను ఈ లోకములో రిక్తునిగా చేసుకొనెను.

5. ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయతచూపి తన్ను తాను తగ్గించుకొనెను.

అందుకుగాను దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలోగాని భూమి క్రింద ఉన్న వారిలో గాని ప్రతిమోకాలును యేసు నామమున వంగునట్లు ప్రతి నాలుక దేవుని మహిమార్థమై యేసు క్రీస్తుప్రభువని ఒప్పుకొనునట్టును ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.

లూకా 4:18, 19 వచనములలో ప్రభువైన యేసు

ఇట్లు సాక్ష్యమిచ్చెను. ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు.

1 యోహాను 2:2 ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతి కరమైయున్నాడు.

నిరాకారముగా, సూన్యముగాను ఉన్న భూమిని దేవుడు స్వతంత్ర్యులుగాను, ఆకారముగాను చేసి సర్వమానవాళిని భూమి మీద నివాస యోగ్యముగా చేసి (కీర్తనలు 136:6) భూమిని నీళ్లమీద పరచి, సూన్యములో వ్రేలాడదీసెను.

రోమా 8:21 ప్రకారము ఈ భూమి దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందునను నిరీక్షణగలదై దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు, నాశనమునకు లోనై దాస్యమునుండి విడిపించబడాలని సృష్టి యావత్తు ఎకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేధన పడుచున్నది. ఆత్మయొక్క ప్రథమ ఫలములు పొందిన మనము కూడా దత్తపుత్రత్వము కొరకు అనగా దేహము యొక్క విమోచనము కొరకు మనలో మనము మూలుగుచున్నాము.

ఆదికాండము 14వ అధ్యాయములో 4గురు రాజులు 12 సంవత్సరాలు కదిరా యోమెలుకు లోబడి 13వ సంవత్సరమున తిరుగుబాటు చేసి అయిదుగురు రాజులతో ఉప్పు సముద్రమైన సిద్దీము లోయలో యుద్ధము చేసి స్వతంత్రులుగా చేయబడిరి.

అపో.కా. 9:4లో అపొస్తలుడైన పౌలుకు ప్రభువైన యేసు దర్శనమిచ్చి కన్నులు తెరచి ధర్మశాస్త్రబానిసత్వమునుండి విడిపించి పౌలును దేవుని వాక్యవిషయములో ప్రభువైన యేసు స్వతంత్రుడుగా ప్రకటించియున్నాడు. అందుకే పౌలు నేను స్వతంత్రుడను కానా? నేను ప్రభువైన యేసును చూడలేదా! 1 కొరింథీ 9:1

రోమా 8:2 క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాపమరణములన్నిటి నుండి నన్ను విడిపించెను. ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దేవుడు దానిని చేసెనని సాక్ష్యమిచ్చెను.

2 కొరింథీ 5:15, 11 కావున జీవించువారు ఇక మీదట తమకొరకు కాక తమ నిమిత్తం మృతి నొంది తిరిగి లేచిన వానికొరకు జీవించవలెనని, ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతనసృష్టి పాతవి గతించెను. ఇదిగో సమస్తము క్రొత్తవాయెను.

గలతీ 4:31 ప్రకారము మనము స్వతంత్రులము, దాసులము కాము. దాసులు శరీరమును బట్టి పుట్టినవారు. ఆత్మను బట్టి పుట్టిన వారు హింసించబడరని వాక్యము సెలవిచ్చుచున్నది. ప్రస్తుతమందున్న అరేబియా దేశములోని సీనాయి కొండ ప్రస్తుత యెరూషలేము దాస్యమందున్నది. పైనున్న యెరూషలేము స్వతంత్రతలో ఉన్నది అది మనకు తల్లి.

యాకోబు 1:25 స్వాతంత్రము నిచ్చు సంపూర్ణమైన తేరి చూచి నిలకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక క్రియను చేయువాడై యుండి తన క్రియల ధన్యుడగును.

గలతీ 5:13 మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట ఆ స్వాతంత్రమును శరీరక్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై ఒకనికి ఒకడు

దాసులైయుండుడి. గలతీ 5:1 దేవుడు మీకు ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించుటకు క్రీస్తు వలన మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుండా చూచుకొనుడి. ఆమేన్.

యుగయుగములకు ఆయనకే మహిమ, ఘనత కలుగునుగాక.

రోమా 5:12 వచనములు ధ్యానము చేస్తే మొదట ఆదాము అను మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును ఈ లోకములో ఏలాగు ప్రవేశించెనో అలాగుననే మనుష్యు లందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను. మరణము అందరికి అందరి ద్వారా వ్యాపించెను.

రోమా 5:19 ఒక మనుష్యుని అవిధేయత వలన అనగా ఆదాము అవిదేయతవలన అనేకులు ఎలాగు పాపులుగా చేయబడితిరో అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. అనగా ప్రభువైన యేసుక్రీస్తు చేసిన ఒక పుణ్యకార్యము వలన కృపావరము మనుష్యులందరికి జీవ ప్రథమైన నీతి విధింపబడుటకు కారణమాయెను.

పాపాము మరణమును అధారము చేసుకుని ఎలాగు ఏలునో అలాగే నిత్యజీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా విస్తరించెను. దేవునికి స్తోత్రము కలుగునుగాక.

ఐగుప్తు దేశములో 430 సం॥లు బానిసత్వములో ఉన్న ఇశ్రాయేలీయులను విడిపించుటకు తృణీకరింపబడిన మోషేకు దేవుని దూత అగ్నిజ్వాలలో ప్రత్యక్షమై దైవదర్శనములు ద్వారా దేవుడు అధికారినిగాను, విమోచకునిగాను నియమించి హెబ్రీయుల వలన నిరాకరింపబడినమోషేను తిరిగి వారి యొద్దకే పంపెను. అపోకా. 7:34,35

యెహోషువా నాయకత్వములో ఇశ్రాయేలీయులు పాలు తేనెలు ప్రవహించుదేశము చేరువరకు, వారు దేశములో స్వాస్థము పొందువరకు వారిని నడిపించెను.

సంఖ్యాకాండము 14:8 వచనములో కాలేబు, యెహోషువా కానాను దేశమును గూర్చి విశ్వాసులతో, ధైర్యముతో ఈ మాటలు పలికిరి. యెహోవా మనయందు ఆనందించిన యెడల ఆ దేశములో మనలను చేర్చి దానిని మనకిచ్చును. అది పాలు తేనెలు ప్రవహించు దేశము.

2000 సంవత్సరములో కలూరు దైవ స్వరూపి ప్రార్ధనమందిరములో నేను పితరుల దోషము విడుదల నిమిత్తము 2 నెలల 10 దినములు ప్రార్ధనలో గడిపినపుడు ఒక దర్శనము చూచితిని. పితరుల దోషలు విడుదల నిమిత్తము ప్రభువు నన్ను 70 దినములు ప్రార్ధనలో ఉన్నప్పుడు ఆ దర్శనాలు చూచితిని

"చాలామంది మనుష్యులు కొండమీదికి పరుగుతీయుచున్నారు. నేను కూడా వారితో చివరిలో పరుగుతీయుచుండగా ఒక తోటమాలి నా చేయిపట్టుకుని భక్తి జీవితములో మూడు అంతస్తులు ఉన్నాయి.

1. దాసులు 2. స్వతంత్రులు 3. నమ్మకస్తులు

1. దాసులు అనగా యోహాను 8:3: యేసు తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమనుగ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును. అనగా వారు మేము అబ్రహాము సంతానము మేము ఎన్నడును ఎవనికిని దాసులమైయుండలేదే. మీరు స్వతంత్రులుగా చేయబడుదురని ఎలా

చెప్పుచున్నారని ఆయనతో అనిరి. అందుకు యేసు పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. దాసుడెల్లప్పుడును ఇంటిలో నివాసము చేయడు. కుమారుడెల్లప్పుడును ఇంటిలో నివాసము చేయును. దాసుడెల్లప్పుడును యజమానునికి కావాలసినవి అడిగిపొందు కొనును. ఎందుకనగా అతడు ఇద్దరు యజమునులకు దాసుడు. అతనిని ఇద్దరు యజమానులు వాడుకొనుటకు గోడమీద పిల్లి లాంటివాడు. ఎటు... అవకాశముంటే అటువైపు పోవును.

దాసునియొక్క విశ్వాసము అభివృద్ధి పొందవలయునని ఉన్నచో తప్పకుండా ఈ విధముగా చేయవలెను. లూకా 17:5-10

లూకా 17:5-10

అపోస్తలులు మా విశ్వాసము వృద్ధి పొందించుమని ప్రభువుతో చెప్పగా ప్రభువు మీకు ఆవగింజంత విశ్వాసముగలవారైతే ఈ కంబలిచెట్టును చూచి సముద్రములో నాటబడుమని చెప్పినపుడు మీకులోబడును. దున్నువాడు గాని, మేపువాడుగాని మీలో ఎవనికైనా ఒక దాసుడుండగా పగలంతా ఎండలో పనిచేసి లేదా గొఱ్ఱెలను కాసి సాయంత్రం పొలమునుండి ఇంటికి వచ్చినపుడు ఆయన యజమానుడు ఆ దాసునితో నీవు ఇప్పుడే వెళ్ళి భోజనము చేయుమని చెప్పునా? చెప్పడు. అంతేకాక నేను భోజనము చేయుటకు ఏమైనా సిద్ధపరచుమని యజమానుడు దాసునితో చెప్పును. అంతట దాసుడునడుము కట్టుకుని యజమానుడు అన్నపానములు పుచ్చుకొనువరకు దాసుడు పరిచారము చేయును. అటుతరువాత నీవు అన్నపానములు పుచ్చుకొనవచ్చునని చెప్పునుగాని, ఆ దాసుడు తనకు ఆజ్ఞాపింపబడిన పనులు చేసినందుకు వాడు దయచూపెనని వానిని మెచ్చునా!

అటువలె మీరును మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత మీరు నిష్ప్రయోజకులమైన దాసులమమేముచేయవలసినవే. చేసియున్నామని చెప్పుడనెను. అప్పుడు ఆ యజమానుని చేత మెప్పు పొందుదువు. దాసుడెల్లప్పుడు ఇంటిబయటఉండి యజమానుని దాసునికి కావలసినవి అడిగి పొందుకొనును.

స్వతంత్రుడు యోహాను 8:36

కుమారుడు మిమ్మును స్వతంత్రులుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులైయుందురు. కుమారుడు ఎల్లప్పుడు తండ్రి ఇంటిలో ఉండును, తండ్రికి సంబంధించినవన్నియు కుమారునివే. కుమారుడు అడుగకపోయిననూ తండ్రి సమస్తము కుమారునికి కావాలసిన వన్నియు అనుగ్రహించును. మత్తయి 6:8

సత్యస్వరూపియగు ఆత్మద్వారా సర్వసత్యము లోనికి నడిపింపబడి నా వాక్యమందు నిలచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమనుగ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును. నీ వాక్యమే సత్యము, కుమారుడు మిమ్ములను స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులైయుండి సత్యమందు ప్రతిష్టచేయ బడుదురు. యోహాను 17:17.

నీవు నా కుమారుడవు అయినప్పటినుండి స్వతంత్రుడవు యోహాను 8:36. కుమారుడెల్లప్పుడును రహస్యమందు చూచు తండ్రికి ప్రార్థన చేయును. గదిలోనికి వెళ్ళి తలుపువేసుకొని ప్రార్థన చేయును. మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా ఉన్నవి ఆయనకు తెలియును. నీ నామము పరిశుద్ధపరచబడునుగాక. నీ చిత్తము పరలోకమందు

నెరవేరునట్లు భూమియందు నెరవేరునుగాక. మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము మమ్ములను క్షమించుము, మమ్ములను శోధనలోనికి తేక దుష్టునినుండి తప్పించుము, మనుష్యుల అపరాధములను క్షమించిన యెడల మా పరలోకపు తండ్రి మీ అపరాధములను క్షమించును మత్తయి 6:5-11

నమ్మకస్తులు : మత్తయి 21:28-30

ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. తన మొదటి కుమారునితో ద్రాక్షతోటకు వెళ్ళి పనిచేయుమని చెప్పగా వాడు నేను పోను అని ఉత్తరమిచ్చెను. తరువాత అతడుమనస్సు మార్చుకొని ద్రాక్షతోటకు పోయిపనిచేసెను. తన రెండవ కుమారునితో ద్రాక్షతోటకు పోయి పనిచేయుమని చెప్పెను. అతడు సంతోషముతో పోదునని చెప్పెను. గాని పనికి వెళ్లలేదు. ఆ ఇద్దరు కుమారులలో ఎవడు తండ్రి ఇష్టప్రకారము చేసినాడు?

చేయనని చెప్పి చేసినవాడా!

చేస్తానని చెప్పి చేయనివాడా!

గలతీ 2:9లో స్థంబములుగా ఎంచబడిన యాకోబు, కేఫా, యోహాను, సున్నతిపొందిన వారికి అపోస్తులడవుటకు పేతురుకు సామర్థ్యము కలుగజేసిన వాడే అన్యజనులకు అపోస్తుల డవుటకు సామర్థ్యము కలుగజేసెనని నాకును, బర్నబాకును తమ కుడి చేతులను ఇచ్చిరి.


# ఐనోను ప్రార్థనా మందిరము

**తెలుగు ఆరాధన సమయము :**

**ప్రతి ఆదివారము ఉ॥ గం॥10.00 నుండి మ॥ గం॥ 12.30 వరకు**

**ఆరాధన నడిపించువారు :**

**ఫస్ట్ పాస్టర్ వేజండ్ల నాగేశ్వరరావు గారు**

**ప్రార్థన అవసరతల కొరకు**

**సెల్ : 9494949199 కి కాల్ చేయవచ్చును.**

whatsapp number 9494949199 truevine ministries group

**లో సభ్యులుగా చేరండి**

**సిలువ నీడ పత్రిక** Online **లో చదువుటకు** www.aenonchurch.org login **అవ్వండి**

**ప్రియ చదువరీ ఈ శీర్షికలో మీకు ఆధ్యాత్మికంగా ఉపయోగపడిన సందేశము గూర్చి మీరు మాతో పంచుకోదలచిన యెడల ఈ క్రింది చిరునామకు పంపగలరు**

**మీరు ఈమెయిల్ చేయదలచిన యెడల** tvmhyd@gmail.com **కి చేయగలరు.**

---

**ప్లాట్ నెం. 469, సెక్రటేరియేట్ హిల్స్(డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్)కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089.**

**తెలంగాణ రాష్ట్రము**

-పాస్టర్. ప్రభాకర్

# తండ్రిప్రేమించిన తనయుడు

(తరువాయిభాగము)

**ఏమిటా గొప్పపాపము?**

**తండ్రికి విరోధమైన కోరిక**

తండ్రిఆస్తిలో నాకువచ్చు భాగమిమ్మని తండ్రిని ఆడుగగాఒక్క మాట లో చెప్పాలంటే తండ్రి, నీవు నాకువద్దు గాని నీ ఆస్తి నాకు కావలి అంటున్నాడు, ఎంత విచాకరమైన కోరిక! నేటిక్రైస్తవ్యములో కూడా ఇదేస్వభావం ఎక్కువగా ప్రభలి వుంది. దేవుడు వద్దు గానీ, దేవుని దీవెనలు కావలనేతత్వము, అనగాదేవుని సంఘము, దేవుని వాక్యం, దేవుని కట్టడలు, దేవునికి మహిమార్ధమైన ప్రవర్తన మొదలగునవి ఏమీపట్టించుకోకుండా వారు ఇష్టానుసారంగా జీవిస్తునే ఉంటారు గాని దేవుడిచ్చే దీవెనలన్నీ వారికే కావాలని ప్రార్దనలు చేస్తారు.

పాస్టరుగారూ, రేపటి ఆదివారము పెళ్ళి చూపులకు వెళ్ళుచున్నాము, ప్రార్దన చేయండి. ఈసారి ఉజ్జీవసభలకు మేము ఉండలేము. ఎందుకంటే పిల్లలకు సెలవులుగదా ఎక్కడైనా నాలుగైదురోజులు సరదాగా గడిపి రావలను కుంటున్నాము, మా ప్రయాణ సౌకర్యముకొరకు, మాఆరోగ్యాల కోరకు ప్రార్దన చేయండి, ఆదివారము సెలవుగదండి,అందుకే ఇద్దరం కలసి హాస్టల్‌లో వున్న మా అబ్బాయిని చూసి వద్దామని వెళ్ళాము, దేవుని దయవలన, మిప్రార్ధన వలన మావాడు బాగానే వున్నాడు. మావాడు ఫస్టుక్లాసులో పాసయ్యేలా ప్రార్దన చేయండి పాస్టరుగారు! ఇటు వంటి మాటలు మనసంఘాల్లో తరుచుగా వినబడుతున్నాయి, ఎందుకని దేవుడు వద్దుగాని దేవుని దీవెన కావాలి అనే తత్వమునుభట్టియే. ఈవిధంగా మాట్లాడే వారికి అస్సలు దైవ నియమముగాని, దైవభీతిగానీ బొత్తిగా లేదనే చెప్పాలి. ఈవిధంగా ప్రారంభమమైన నిర్లక్ష్యం చివరకి పూర్తిగా దేవుని నుండి వేరై లోకములో కలసిపోవడానికి కారణమవుతుంది.

ఆచిన్నకుమారుడు తనతండ్రికి ఇష్టములేని విరోధపు కోరికతో తండ్రినిదు:ఖ పెట్టాడు. నేడు మనంకూడా దేవునికి ఇష్టము లేనివి కావాలని కోరుకుంటూ వీటి కొరకే మన ధనాన్ని సమయాన్ని వెచ్చించుటలేదా? ఇతరులు ఏమి కలిగియున్నారో అవి మనము కూడా కలిగి యుండాలని కోరుకొనుట శరీరసంబంధమైనది, అదికొంత కాలముమట్టుకు. ప్రయోజన కరంగాను, సంతోషదాయకంగాను ఉంటుంది, కాని దేవుడు మనం ఏమి కలిగి యుండాలని కోరుచున్నాడో దానిని మనము కోరుకొనినయడల అది ఆత్మసంబంధము గాను,శాశ్వతమైనదిగానూ ఉండును. భూసంబంధమైవన్నీ గతించిపోయేవే, కేవలం పరసంబంధమైనవే నిత్యం నిలిచేవి.

కాబట్టి మనం ఏమికోరుకున్నా అది దేవుని ఆమోద ముద్రకు యోగ్య మైనదా కాదా అని ముమ్మారు ఆలోచించవలసిన అవసరం

ఎంతైనాఉంది. లేకపోతే మనం కోరుకొని కొనుక్కున్నది లేక సంపాదించుకున్నది మనఆధ్యాత్మిక పతనానికి కారణమవుతుంది. మనలను దేవుని నుండి దూరం చేసేదిగా ఉండేప్రమాదం ఉంది. ఉదాహరణకు
ఈనాడు ఎంతోమంది క్రైస్తవులు వారి అనుదిన బైబిలు ధ్యానము చేయలేకపోవుటకు ప్రార్దన లో ఎక్కువ సమయము గడపలేకపోవుటకు కుటుంబారాధనకు కూడుకోలేకపోవుటకు చివరకి ఆదివారం దేవుని మందిరమునకు ఆలస్యముగా వెళ్ళుటకు లేక అసలే వెళ్ళలేక పోవుటకు కారణం కోరుకొని కొనుక్కున్న టి.వి కాదా? టి.వి ఉండుట తప్పు కాక పావచ్చునేమో గాని ఆ టి,విని బట్టి మన అనుదిన ఆధ్యాత్మిక నియమములకు భంగము వాటిల్లేట్లయితే అదిలేకపోవుటయే మంచిదిగదా! నీ ఇంటి లోనికి టి,వి వచ్చినప్పటినుండి నీపిల్లలు సినిమాలకుఅలవాటుపడలేదా? గంటలతరబడి దానిముందు కూర్చొని మీరు కాలక్షేపం చేయుటలేదా?
అదేవిధంగా ఈనాడు అనేకమంది విశ్వాసులు తమ వివాహసంధాలలో కట్నాలకు ప్రాముఖ్యిత నిచ్చి అన్యులతో సమానమైన నామకార్ధ క్రైస్తవులతో వివాహసంబంధాలు కుదుర్చుకొంటు న్నారు అయ్యో! ఇది దేవునికి విరోధమైన కోరిక కాదా? సమస్త కీడులకు మూలమైన డబ్బుకు ప్రాధాన్యత నివ్వడం మనవిశ్వాస జీవితములోనికి ఒక గొప్పకీడును కోరితెచ్చుకొన్నట్లే.అనేకులు తమస్తామతకు మించిన ఎంతో విలువైన వస్త్రాలు, నగలు, కట్టడములు, ఇంట్లో విలాసవంతమైన వస్తు సామాగ్రి మరియు అలంకరణలు మొదలగునవి
ఏవేవో కావాలని కోరుకొనుట ద్వారా చాలామంది మంచివిశ్వాసులు అప్పులపాలై పోవుచున్నారు. ఆ అప్పలు తీర్చేనిమిత్తం ఎన్నోతప్పలు చేయుచున్నారు, ఎన్నోఅబద్దాలాడి అక్రమ మార్గాలను అనుసరించి లంచగొండులై తమ విశ్వాస జీవితానికి పతనము, దేవుని నామానికి దూషణ తెస్తున్నారు. మనం ఏది కోరుకున్నప్పటికి అది మనపరిశుద్ధ జీవితానికి ఏమాత్రం ఆటంకముగా ఉండకూడదు.
మన ఆధ్యాత్మిక అభివృద్ధికి, మనపరిశుద్ద జీవితానికి ప్రోత్సాహ కరంగానూ, కాపుదలగాను ఉడాలి, కాబట్టి విశ్వాసులు తమకోరికల విషయములో అతిజాగ్రత్తగా ఉండాలి.
బి. తండ్రికి విరోధమైన ప్రదేశము :-
ఆచిన్నకుమారుడు సమాస్తమును కూర్చుకొని దూరదేశమునకు ప్రయాణమై పోయి అనగా తండ్రితో తనకు వున్న సంబధము తెగిపోయేటంత దూరం వెళ్ళిపోయాడు. ఇది తండ్రికి తీరనిలోటు, భరించలేని బాధ, ఆసర, తండ్రికి తన బిడ్డలవిషయమై కూడా అనాదిగా ఉన్న సమస్య ఇదే. తనతో ఉండాలని, తనవలే ఉండాలని, తనస్వరూపములో రూపించి సృష్టించుకొన్న ఆదాము మొదలుకొని అందరూ దేవునికి ఇదేవిధముగా దూరమైపోయారు, చివరికి తమపాప పరిహారార్ధం తనప్రాణాన్ని బలిగా అర్పించిన యేసుక్రీస్తు విషయములో కూడా ఈనాటి క్రైస్తవుల ప్రవర్తన అలగే వున్నది. మహోన్నతుడైన దేవుడు మనతో కలిసి ఉండాలని

ఎంతగానో ఇష్టపడుతున్నాడు,అయితే అనేకసార్లు మనకు మనమై ఆయనకు దూరమైపోతున్నాము, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. అని ఆయన చెప్పినప్పటికి మనం ఏదో చేయగోరి ఆయనకువేరై, దూరముగా ఉండుట తరచుగా జరుగుచున్నది.

నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము, నిత్యమార్గమున నన్నునడిపింపుము అని దావీదు దేవుని వేడుకున్నాడు. ఒకసారి దావీదు యుద్ధపమయములో

మిద్దెమీదికి వెళ్ళాడు. ఆ వెళ్ళకూడని స్థలానికివెళ్ళి చూడగూడనిది చూచి చేయకూడనిది చేశాడు. దేవుని నామమునకు అవమానము తెచ్చాడు (2సమూ. 12:14) తనలో తాను సారము లేనివాడై, ఎండి క్షీణించిపోయాడు (కీర్తనలు 32:34) అస్తిరుడై రక్షణానందమును పోగొట్టుకున్నాడు (కీర్తనలు 51:10:12)

అందుకే ఇప్పుడు దావీదు తనను దేవుని పరిశీలనకు అప్పగించుకొంటున్నాడు. ఇక ఎప్పుడు నేను నీకు దూరము కాకుండా ఉండునట్లు నిత్యమార్గములో నన్ను నడిపించుమని వేడుకొంటున్నాడు. "నన్ను నయోమి అనక మారా అనుడి అంటుంది. నయోమి. దేవుని దర్శన ప్రదేశమైన బెత్లెహేములో కలిగిన కొద్దిపాటి ఇబ్బందిని తట్టుకోలేని మనస్సుగలవారై కుటుంబసమేతముగా దేవుడు శపించిన మోయాబు దేశమును చేరారు. అక్కడ ఇబ్బంది లేకుండా బ్రతకవచ్చుననుకున్నారు. ఆ దేశస్తులతో వివాహ బంధాలు ఏర్పరచుకొని అక్కడే స్థిరపడిపోయారు. చివరికి మధురమైన నయోమి జీవితం చేదుగా మారిపోయింది. ఎంత హాయిగా బ్రతకవచ్చు, ఎన్నో మేడలు కట్టుకోవచు అని వెళ్ళిన మోయాబులో నయోమి మూడు గోరీలు కట్టించింది. ముగ్గురు విధవరాండ్రై మిగిలిలారు.

"ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికోపట్టణమునకు దిగివెళ్ళిపోవుచున్నాడు. దొంగలచేతిలో చిక్కాడు. సమస్తమును దోచుకున్నారు, దెబ్బలు కొట్టారు, కొరప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు (లూకా 10:30) నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్ళి అక్కడ ఒక సంవత్సరము నుండి వ్యాపారముచేసి లాభము సంపాదింతము రండని చెప్పకొనువారలారా, రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీజీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే. (యాకోబు 4:14,14) దేవునికి దూరముగా వెళ్ళిపోయి తమ జీవితాలను నాశనము చేసుకొన్నవారి సందర్భాలు బైబిలులో మరెన్నో చూడగలము. వీరందరూ మనకు బుద్ధిపాఠములను నేర్పించు ఉపాధ్యాయులే.

మనము దేవునికి విరోధమైన ప్రదేశములో అడుగుపెట్టుటకు సాహసించకూడదు. అట్టి తెగింపు మనకు గొప్ప కీడును గుర్తుచేస్తుంది. మన ప్రభువు మనతో వుండలేని ఏ స్థలమందైనను మనమునూ ఉండకూడదు. అట్టి ప్రదేశములు ప్రస్తుతము మనకు అనుకూలముగా వున్నప్పటికినీ దాని పర్యవసానము చాలా భయంకరమైనదిగా ఉంటుంది. దీనికి ఆ చిన్న కుమారుడు సాదృశ్యముగావున్నాడు. తండ్రికి

అందుబాటులో లేనంత దూరదేశం వెళ్ళిపోయాడు. ఎంతో ఉత్సాహముతో వెళ్ళాడు. ఎన్నో ఆశలతో వెళ్ళాడు గాని చివరకి తన బ్రతుకు పందులపాలైంది.

సి. తండ్రికి విరోధమైన జీవితం :

అచ్చట తన ఆస్తిని దుర్వ్యాపారమువలన పాడు చేసాడు. ఈ వాక్య భాగాన్ని ఆయా తర్జుమాలలో చూచినట్లయితే అతడు అచ్చట ఏదో వ్యాపారము చేసి ఆ డబ్బును పాడుచేయలేదు గాని తనవిలాసానికే ఖర్చు చేసినట్టు గమనించగలము. దుర్వ్యాపారము అనగా దుర్వసనములని 1 పేతురు 4:3,4, ఎఫెసీ 5:18 వాక్యభాగములనుబట్టి మరితేటగా గ్రహించగలము, పోకిరి చేష్టలు, దురాశ, మధ్యపానము, అల్లర్లతో కూడిన ఆటపాటలు, త్రాగుబోతులవిందులు, అన్యజనుల ఇష్టము నెరవేర్చునడవడిక ఇవన్నీ దుర్వ్యాపారములో చేర్చబడినవే. వీటన్నిటికి అతడు అలవాటుపడిపోయాడు. మనస్సాక్షిని చంపుకున్నాడు, అపవిత్రమైన వాటిని అంగీకరించి ఆనందిస్తున్నాడు. అదే అసలు జీవితం అనుకున్నాడు. ఇంతకాలం ఏవో బంధకాలలో ఉండి విడుదుల పొందినవానివలె గంతులు వేస్తున్నాడు. తన మనస్సుకు నచ్చినవన్నీ శరీరము నిశ్చయించిన వన్నీ ఏ మాత్రము వెనుకాడకుండా ఎవరికి భయపడకుండా చేసేస్తున్నాడు. అడ్డు అదుపు లేదు. అతడిప్పుడు ఏ ఆజ్ఞకు గాని ఏ నియమమునకు గాని కట్టుబడ్డవాడు కాదు. ఎందుకనగా తనకు కావాలసినంత విలాసవంతముగా జీవించడానికి సరిపోయేటంత ధనము తనదగ్గర ఉంది. సుఖబోగములను అనుభవించడానికే ఆ ఆస్తినంతా కేటాయించాడు. అతడు ఎవరికీ లెక్కచెప్పనక్కరలేదు. తన ఆస్తితన ఇష్టం.

ఇది ఆనాటి చిన్న కుమారుని పరిస్థితి అయితే నేటి దేవని పిల్లల స్థితి ఎలా ఉంది అని గమనించి చూస్తే క్రైస్తవులుగా, దేవుని సంఘములో నాయకులుగా పిలవబడు తున్నవారు కూడా సరిగ్గా ఆ చిన్న కుమారునే పోలిప్రవర్తిస్తున్నారు. క్రైస్తవులు అనగా అమూల్యమైన క్రీస్తురక్తము చేత విమోచింప బడినవారు. అనగా విలువపెట్టికొనబడినవారు. అనగా మనలను మరొకరు కొనుకొన్నారు అని అర్థం. ఆ మరొకరు ఎవరో కాదు క్రీస్తే అందుకే మనం క్రీస్తు వారం లేక క్రైస్తవులమయ్యాము. మనము మన సొత్తు కాదు సుమా! క్రైస్తవజీవిత ఆరంభానికి ఈ ఒప్పుకోలు పునాది వంటిది. ఇది బలమైన పునాది. దీని మీద కట్టబడుచున్న క్రైస్తవ జీవితములో పెట్టబడే ప్రతి రాయి ఈ ఒప్పుకోలు కలిగినదై యున్నప్పుడే ఆ జీవితం పరిశుద్ధాత్మకు నివాసయోగ్యముగా ఉంటుంది. మనము మన సొత్తుకాదు కాబట్టి మన జీవితాన్ని మన కిష్టమైనట్టు వాడుకోకూడదని గ్రహించాలి. మన జీవితం దేవునికిష్టమైనట్లే వాడుకోవాలి. అదే మన పరలోకపు తండ్రి కోరుకొనేది. దీనికి మించినదేదైనా పరలోకమునకు విరోధమైన పాపముగానే పరిగణించబడుతుంది. అని మనం ధ్యానిస్తున్న ఈ ఉపమానము సూటిగా బోధిస్తుంది.

డి. తండ్రికి విరోధమైన సహవాసము

వెళ్ళి ఆ దేశస్తులలో ఒకనిచెంత చేరెను. ఏదేశము

తండ్రినుండి తనను దూరం చేసిందో, ఏ దేశములో తాను పూర్తిగా నష్టపోయి పాడైపోయాడో, ఏ దేశములో తీరని కరువు ఏర్పడిందో ఆ దేశములోనే ఒకని చెంతకు చేరాడు. ఆ దుస్థితిలో అతడే తాను ఆశ్రయించ డానికి యోగ్యుడుగా కనబడియుంటాడు. అతడు పైకి అన్ని విధాల తనను ఆదుకొనుటకు అనుకూలమైన వ్యక్తిగా కనబడ్డాడు గాని వెనుకవైపు పందులను పెట్టుకొని బ్రతికేవిషయం చిన్న కుమారునికి ఏమి టెలుసు. అయినా ఆ విషయం తెలిసిన తరువాత కూడ అతనిని విడిచి వెళ్ళలేకపోయాడు. కారణం గత్యంతరం లేదు.

తండ్రిని విడిచివెళ్ళిపోయిన ఈ చిన్న కుమారునికి ఆ దూరదేశములో ఆయా సందర్భాలను బట్టి ఆయా వ్యక్తులతో పరిచయం ఏర్పడి ఉంటుందని సహజంగా గ్రహించగలం. వారిలో కొందరితోనైన స్నేహం, మరి కొందరితో రకరకాల సంబంధాలు ఏర్పడి ఉండవచ్చు. అందులో కొద్దిమందితో లోతైన బంధము పెట్టుకొనిఉండవచ్చు. వీరంతా ఎటువంటివారై యుండవచ్చునో అనే విషయాన్ని చాలా సులభముగా అర్థం చేసుకొనవచ్చును. వారిలో ఒక్కరు కూడా ఈ చిన్న కుమారుడు పాడైపోకుండా ప్రయత్నించి బాగుచేయలేదు. ఒక్కరుకూడా అతడు తిరిగి తన తండ్రియొద్దకు వెళ్ళుటకు కారకులుకాలేదు. అతని ఇష్టానికి ఇష్టపడ్డారు, అతని చెడు అలవాట్లను ప్రోత్సహించారు, అతని ఆనందములో ఆనందించారు, అతని అనాగరిక అవివేక జీవిత విధానములను పొగిడారు. అతని నీతిహీనమైన జీవితాన్ని అనుసరించారు. చివరికి వారంతా ఈ చిన్న కుమారుని ఇబ్బందుల్లో విడిచి వెళ్ళిపోయారు. ఒంటిరి వాడిని చేశారు. వీరు నిజమైన స్నేహితులుకారు. ఈలాంటి మరో చిన్న కుమారున్ని వెతుక్కుంటూ వెళ్ళిపోయారు. వారి జీవితమే అంత భయభక్తులు లేవు. అదుపు ఆజ్ఞలు లేవు, నీతినియమాలు అసలే లేవు, అంతము వరకు వారు అలాగే బ్రతికారు.

అల్లారుముద్దుగా పెంచి ఎంతోప్రేమతో తన బాగోగులు చూచుకొంటున్న తండ్రి కౌగిలిదంటే వారి సహవాసములోనే తన జీవితం బాగుంటుందనుకొన్నాడు. గాని పతనమైపో యాడు. తానంతగా పాడైపోయేవరకు ఏమిజరుగుతుందో అర్థం కానంతమత్తులో చిక్కుకొనిపోయాడు. పూర్తిగా పాడైపోయాక తన చుట్టూ చూచుకున్నాడు. అంతా శూన్యమే కనబడింది. స్నేహితులంతా శూన్యంగా మారిపోయారు! భోరున ఏడవాలనిపించింది గాని అయ్యోపాపం అనేవారి ఏరి? ఎంత ఏడ్చినా, ఎన్నిరోజులు ఏడ్చినా చివరికితానే ఊరుకోవాలి. ఓదార్చేవారే లేదురు. కాబట్టి ఏడ్చిలాభం లేదు, ఏదో ఒకటి ఆలోచనచేసి కనీసం కడుపుమంటైన చల్లార్చుకోవాలని లేచివెళ్ళాడు ఎక్కడికి? మరో హృదయంలేని మనిషిపంచకు!

ప్రియ క్రైస్తవులారా, ఈ చిన్న కుమారుని నాటి ప్రవర్తన నేడు మీ పరిస్థితిని పోలియున్నదా? ఎంత కాలము నుండి నీవు తండ్రికి దూరంగా ఉంటూ లోకముతో సాంగత్యం పెంపొందిచు కొంటున్నావ్? జాగ్రత్త! పతనమయ్యేవరకు నీకు అంతా బాగానే ఉంటుంది. ఆ తర్వత దిక్కుమాలిన స్థితిలో విడువబడతావు.

-పాస్టర్ పి. ఐజక్

# పరిశుద్ధాత్మను పొందుడి

మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో సిలువనీడ పాఠకులకు క్రీస్తుయేసు నామములో క్షేమాభివృద్ధి కల్గును గాక.

యేసుక్రీస్తు ప్రభువు తన యొక్క శిష్యులను చూచుచు... ఆయన ఆ మాట చెప్పి వారిమీద ఊది పరిశుద్ధాత్మను పొందుడి. (యోహాను 20:22) అనుచు ఒక ఆజ్ఞ ఇచ్చుచున్నట్లుగా చెప్పుచున్నాడు. యోవేలు 2:28, అ.పో.కా. 2:17 వచనములో అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను మీకుమారులును, మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యవ్వనులకు దర్శనములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు. అనుచు ప్రవచనాత్మకముగా చెప్పబడియుండు టను చదువుచున్నాము. దేవుని యొక్క వాగ్ధానమే ఇది. కనుకనే అందరు దేవుని యొక్క పరిశుద్ధాత్మతో నడిపింపబడి యుండవలెనను చు దేవుడు కోరుచు న్నాడు.

పాత నిబంధనలో ఒక విషయమును లేదా ఒక పనిని చేయుటకు ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన రాజులపైన దేవుని యొక్క ప్రవక్తలపైనను న్యాయాధిపతులపైనను కొన్ని నిర్ణయ సమయములలో మాత్రమే దేవుని పరిశుద్ధాత్మ దిగివచ్చుటను చదువుచున్నాము. ఐతే క్రొత్త నిబంధనలో దేవుని యొక్క వాగ్ధానమేమై యున్నదంటే సర్వ శరీరులందరిపైన ఆయన యొక్క ఆత్మను కుమ్మరించుచున్నట్లుగా దేవుని వాక్యము చెప్పుచున్నది. యేసుక్రీస్తును స్వంతరక్షకునిగా అంగీకరించిన వారందరిపైన ప్రభువు తన యొక్క పరిశుద్ధాత్మను కుమ్మరించ గోరుచున్నాడు. ఇది దేవుని యొక్క చిత్తమైయున్నది. ఆయన యొక్క వాంఛయైయున్నది. అది మాత్రమే కాదు గాని సదాకాలము మీలో (మనతో) జీవించుచున్న ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మ దేవుడ్ని మనకు తండ్రి దేవుడు అనుగ్రహించున్నాడనే విషయమే.

క్రొత్త నిబంధన కాలములో జీవించుచున్న మనకిది క్రొత్త అనుభవమే. ఆయన వారిని కలుసుకొని వారికీలాగున ఆజ్ఞాపించెను. మీరు యెరూషలేము నుండి వెళ్ళక నా వలన వినిన తండ్రి యొక్క వాగ్ధానము కొరకు కనిపెట్టుకొని యుండుడి.

అ.పోకా. 1:4 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను

యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులయియుందురని వారితో చెప్పెను. అ.పోకా. 1:8 పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచుబలమైనగాలివంటి ఒకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారుకూర్చుండియున్న ఇల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి వారిలో ఒకొక్కని మీదవ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆ ఆత్మవారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. అ.పోకా. 2:1-4 మనము రక్షణ పొందుచున్నప్పుడే త్రియేక దేవుడు మనలోనికి వచ్చుచున్నాడు. మరొక ఆత్మ అనుభవమే, ఆత్మలో నింపబడుట అనేది ఏదియులేదు. అనుకొనుచు కొందరు వాదించుచు న్నారు. కొందరేమో పరిశుద్ధాత్మ, అన్యభాషలు, పెంతెకోస్తు సంఘం వారికి అని, మరి కొందరు బాప్తిస్మము పొందినప్పుడే పరిశుద్ధాత్మపొందుకున్నాము అని వేర్వేరు అభిప్రాయములుకల్గుచున్నవి. ఐతే దేవుని వాక్యము ఈ రెండింటిని వేర్వేరుగా మనకు తెలియపరచుచున్నది. దేవుని వాక్యములను స్పష్టముగా చదివి ధ్యానించినప్పుడు వాటిని గూర్చి మనమెంతో తెలుసుకొనగల్గుతాము.

రక్షణానుభవము వేరే... పరిశుద్ధాత్మతో నింపబడుట వేరే కొంతమంది రక్షణ పొందుచున్న సమయములోనే పాపమును వదిలిపెట్టి రక్షణ పొందుచున్న సమయములోనే ప్రభువు వారి యొక్క హృదయములలో వెంటనే వెనువెంటనే తమ యొక్క హృదయములను నింపినటువంటి దివ్యమైన అనుభవము లను పొందుకొన్నవారు లేకపోలేదు. ఎలాగనగా మొదటిగా మనము రక్షణ పొందినప్పుడు ఇది జరుగుచున్నది. పరిశు ద్ధాత్మ యొక్క క్రియ లేకుండా మనము రక్షణ పొందుట అసాధ్యమే. పరిశుద్ధాత్ముడే మన యొక్క మనస్సును మార్చివేయు చున్నాడు. మనలను మారుమనస్స పొందుటకు ప్రేరేపించుచున్నాడు. అందును గూర్చి అపోస్తలుడైన పౌలుగారు వ్రాయుచున్నాడు. “మీరును సత్యవాక్య మును అనగా మీ రక్షణ సువార్తను విని క్రీస్తునందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. ఎఫెసీ 1:13-14 అని వ్రాయుచున్నాడు. మీరు మారుమనస్స పొందిరక్షణను పొందుకున్న తర్వాత మీరు విశ్వాసులుగా

అయ్యాక పరిశుద్ధాత్మ ద్వారాగా మీరు ముద్ర పొందుకొన్నారు. పరిశుద్ధాత్మయొక్క ముద్రను మీరు పొందుకొన్న వారౌతారు. అనగా మనము విశ్వాసులముగా అయ్యాక "మీరు దేవుని పిల్లలు" అనే ముద్రను పరిశుద్ధాత్ముడు ముద్రవేయగా ఈ ముద్రవేయబడిన అనుభవము ఒకటైతే పరిశుద్ధాత్మతో నింపబడే అనుభవము మరొకటి అని చెప్పవచ్చును.

నేను తండ్రిని వేడుకొందును మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను లేక (ఉత్తరవాది) అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీక నుగ్రహించును. లోకము ఆయనను చూడదు ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును. మీలో ఉండును.

యోహాను 14:16-17 : పరిశుద్ధాత్ముడు వారిలో నివాసము చేయుచున్నాడు. మరి ఎందుకొరకు పెంతెకొస్తురోజు వరకు వారిని ఎదురుచూడమని చెప్పుచున్నాడు. వారు మారుమనస్సు పొందుకొని యేసును వెంబడించుటకు తమను ఒప్పుకొనునప్పుడు వారు పరిశుద్ధాత్మ యొక్క ముద్రను పొందుకొన్నారు. ఐతే యేసు ఆయన తన శిష్యులను చూచుచు ఇది చాలదు. పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము మీరు పొందుకొనవలెను. పరిశుద్ధాత్మయొక్క నింపుదలను మీరు పొందుకొనవలెను. పరిశుద్ధాత్మయొక్క అభిషేకమును పొందుకొనవలెను అనుచు చెప్పుటను మరి మరి వివరించుటకు గూర్చి దేవుని వాక్యములో చదువుచున్నాము. సౌలు దమస్కుకు పోవుచున్న మార్గములో యేసువలన సందింపబడి రక్షణ పొంది అతను సంపూర్ణముగా దేవునికి సమర్పించుకొన్నాడు. 3 రోజులు ఉపవాసము చేసిన తర్వాత ప్రార్థన చేయుచున్న సమయములో అననీయ అనే ప్రవక్తను ప్రభువు ఆయన యొద్దకు పంపెను. ఆ ప్రవక్త సౌలు యొద్దకు వచ్చాడు. అననీయ వెళ్ళి ఆ ఇంటప్రవేశించి అతని మీద చేతులుంచి సౌలా సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు నీవు దృష్టిపొంది పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను. అ.పో.కా. 9:17.

చూశారా... సౌలు రెండురోజులకు ముందుగానే రక్షణానుభవము పొందుకు న్నాడు. ఐతే అతడు పరిశుద్ధాత్మతో నింపుబడుటకు దేవుడు ఒక ప్రవక్తను అక్కడికి పంపించాడు. అలాగైతే రక్షణానుభవముతో నిలిచిపోకూడదనియే కదా. పరిశుద్ధాత్మ యొక్క నింపుదలను

మనము తప్పకుండా పొందుకొనవలసినదే ఏ సంఘం వారైన అందరు మారుమనస్సు రక్షణానుభవము పొందుచున్నట్లుగా పరిశుద్ధాత్మభిషేకమును పొందాలి. ఇది దేవుని వాగ్ధానమే గాని సంఘ సంస్థలకు సంభవించినది కాదు. ఇది మనుష్యులకు దేవుని వరము.

ఎఫెసీ సంఘములో విశ్వాసులు యేసుక్రీస్తును పొందుకున్నవారే రక్షణ బాప్తీస్మము పొందినవారే పౌలు వారిని సందించినప్పుడు వారు పరిశుద్ధాత్ముడు న్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అపో.కా. 19:2 తరువాత పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మవారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలలో మాటలాడుటకు ప్రవచించుటకు మొదలుపెట్టిరి. అ.పోకా. 19:6.

అలాగైతే రక్షణ పొందిన విశ్వాసులు అందరు పరిశుద్ధాత్మతో నింపబడిన అనుభవమును తప్పకుండా పొందు కోవలసినదే అనుచు దేవుని వాక్యము స్పష్టముగా చెప్పుచున్నది. కనుక రక్షణ (బాప్తిస్మము) పొందగానే అన్నియు సంపూర్ణమైపోతాయి అనుచు అనుకో కూడదు. తర్వాత ఆత్మ అనుభవమైన పరిశు ద్ధాత్మ యొక్క నింపుదల కొరకు ఎక్కువగా ప్రార్థన విశ్వాసముతో వాక్యముతో ముందుకుసాగవలసియున్నది. పరిశు ద్ధాత్మను పొందిన వారి ద్వారా బలమైన ఆత్మకార్యాలు జరుగుతాయి.

సమరయు వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపోస్తలులు విని, పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్థన చేసిరి. అంతకముందు వారిలో ఎవని మీదను (పరిశుద్ధాత్మ) ఆయన దిగియుండలేదు. వారు ప్రభువైన యేసునామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి. అపో.కా. 8:14-16.

పరిశుద్ధాత్ముడు మనతో ఉంటూ మనలను రక్షణపొందుటకు ప్రేరేపిస్తూ ఉంటారు. బాప్తిస్మము (రక్షణ) అనుభవము వేరు పరిశుద్ధాత్మనింపుదల (వేరు) పరిశు ద్ధాత్మతో నింపబడాలనుకుంటే ఆశ నీలో ఉంటే ఆయన నీ దాహమును తీర్చును.

లూకా 24:49 : పరిశుద్ధాత్మతో నింపబడుటకు కనిపెట్టి ప్రార్థించాలి.

అ.పోకా. 5:32 : పరిశుద్ధాత్మతో నింపబడుటకు వాక్యముకు విధేయులు కావాలి.

అ.పోకా. 8:18 : పరిశుద్ధాత్మతో నింపబడుటకు అపోస్తలులు చేతులుంచు ద్వారా దేవుడు మిమ్మును ఆత్మీయముగా బలపరచి తన ఆత్మలో నింపును గాక ఆమేన్?

-సహో. వి. వి.చందర్

# లేయ

లేయా పేరు దాదాపు 32 సార్లు పరిశుద్ధగ్రంథములో వ్రాయబడియున్నది. అందులో ముప్తై ఒక్క సార్లు ఆదికాండములోనే రాయబడి ఉన్నది. ఆ 32వ సారి రూతు గ్రంథంలో రాయబడిఉన్నది.

లాబానుకు కలిగిన ఇద్దరు కుమార్తెలలో లేయా పెద్దది ఆమె చెల్లెలు రాహేలు.

ఈ లాబాను పద్దనరాములో నివసించే సిరియావాడైన బెతూయేలు కుమారుడు. ఈ సిరియా వాడైన లాబాను రిబ్కా సహోదరుడు. రిబ్కా యాకోబు తల్లి. అబ్రహాము దేవుని పిలుపునకు లోబడి నాహోరు మరియు అబ్రహాము యొుక్క ఇతర కుటుంబ సభ్యులనుండి వేరై కానాను దేశమునకు వచ్చి నివసించినాడు.

అబ్రహాము కానానులో నివసించి ఇస్సాకును కనెను. ఇస్సాకు లాబాను సహోదరి అయిన రిబ్కాను వివాహం చేసుకుని ఏశావు, యాకోబును కనెను. యాకోబు తన అన్నను, తండ్రిని మోసపుచ్చి తన తల్లి అయిన రిబ్కా ఆలోచన ప్రకారముగా తన మామ అయిన లాబాను వద్దకు పారిపోయి అక్కడ రాహేలును చూసి ఆమె ప్రేమించి ఆమెను పెండ్లిచేసు కోవాలనుకున్నాడు.

అబ్రహాము అబ్రాముగా ఉన్నప్పుడు కల్దీయుల ప్రదేశములో నివసించే వాడు. వీరి కుటుంబం అంతా కూడా విగ్రహారాధన చేసేవారు. నోవాహు కుమారుడైన షేము వంశావళిలో 10వ తరము వాడు అబ్రాము. అబ్రాము దేవుని పిలుపుకు లోబడినవాడై తన బంధువులను అందరిని తన సొంత ఊరును విడిచి వచ్చాడు. అక్కడ నుండి కానాను దేశమునకు వచ్చిరి. అబ్రాము శారాలు ఇరువురు అతని దాస దాసీలు ఆయన ఆస్తి తీసుకొని వచ్చాడు కాని మిగిలిన బంధువులు అక్కడే నిలిచి పోయారు వారు ఆ విగ్రహారాధనలోనే ఉండిపోయారు. అయినా అబ్రహాము తన కుమారునికి తన బంధువులలోని రిబ్కాను వివాహమునకు అంగీకరించాడు, అలాగే యాకోబును కూడా తన తల్లి బంధువులనుండి అంటే రిబ్కా సహోదరుడైన లాబాను కూతుళ్ళనుండి వివాహము చేయుట మంచిదని ఆలోచన ఉండి ఉండవచ్చు.

యాకోబు అలాగే తన మామయైన లాబాను కుమార్తెను ప్రేమించాడు. రాహేలును వివాహము చేయదలిచాడు. కానీ లాబానుకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె లేయా, ఈమె రాహేలులాగ అందమైనది కాదు. కళ్ళు కొద్దిగా జబ్బుకలిగినవి. బహుశా లాబాను ఆలోచించి ఉండవచ్చు. ఆమెకు పెళ్ళి చేయడానికి వరుడిని వెదకలేనేమో అని కాబట్టి మోసపూరితంగా యాకోబుకు ఇచ్చి పెళ్ళిచేసాడు. యాకోబు రాహేలు కొరకు 7 సంవత్సరములు పనిచేసాడు. లాబాను వద్ద కానీ ఆ 7 సంవత్సరములు

వ్యర్ధమైపోయాయి. అయితే యాకోబు మరో 7 సంవత్సరములు రాహేలు కొరకు పనిచేసాడు. యాకోబు మొదటి వివాహము లేయాతో, రెండవ వివాహము రాహేలుతో ఏడు సంవత్సరముల వ్యవధిలో జరిగినవి. యాకోబు వీరిరువురుని ప్రేమించలేదు, కేవలం రాహేలును ప్రేమించాడు. అలాగే వీరిరువురు వివాహమైనప్పుడు తండ్రి మార్గములో నడిచి విగ్రహాలనే పూజించేవారేమో, రాహేలు యాకోబుతో ప్రయాణమైనపుడు తండ్రి పూజించే విగ్రహాలను దొంగలించినట్లు చూస్తాము. కానీ లేయా గమనించండి, ఆమె విగ్రహాలను కోరుకొనలేదు.

లేయా తండ్రి చేతిలో ఒక కీలుబొమ్మలా దొంగ వివాహమునకు ఒప్పుకోవలసి వచ్చినది. పెళ్ళి అయ్యాక భర్త ప్రేమను పొందలేదు. చాలా కష్టమైన పరిస్థితి. కానీ గమనించండి ఆమెకు కుమారుడు పుట్టినప్పుడు వానికి రుబేను అని పేరుపెట్టినది. యెహోవా నా శ్రమను చూచెను. గనుక నా పెనిమిటి నన్ను ప్రేమించెను అని రుబేను అను పేరు పెట్టెను. ఎంత అద్భుతమైన సాక్ష్యము అనొచ్చునేమో. అప్పటి వరకు తండ్రి చేసిన విగ్రహారాధన చూసిన లేయ వివాహము అయిన తరువాత భర్త మార్గములోనికి వచ్చినట్టుగా యాకోబు దేవుడైన యెహోవాను పూజించి ఆరాధించే స్త్రీగా, గృహిణిగా మారినట్టుగా మనము చూస్తున్నాము. ఆమె రుబేను అని పెట్టిన పేరును మనము గమనిస్తే ఆమె హృదయములో రెండు విషయాలు నిలచి ఉన్నాయి. మొదటిది, ఆమె ఆరాధించే దేవుడు, యెహోవా, రెండవది ఆమె కోరుకునే ప్రేమ, ఆమె భర్త యాకోబు, లేయా సంపూర్ణముగా తన హృదయములోనుండి విగ్రహాలను తన తండ్రి నేర్పించిన, పూజించిన విగ్రహాలను విధానాలను తీసివేసినట్టుగా చూస్తున్నాము. దేవాది దేవుడైన యెహోవా మీద ఆధారపడినట్టుగా చూస్తున్నాము. ఆమె జీవితములో దేవుని ప్రాధాన్యత ఎంతగా ఉన్నదంటే ఆమె సంతోష సమయమైనటువంటి కుమారుని కనిన సందర్భమును దేవుని జ్ఞాపకము చేసుకుని ఆయనను ఆరాధించడానికి ఇష్టపడినది. ఎంత గొప్ప మార్పు. యాకోబు భర్తగా పొందిన లేయ, యాకోబు దేవుని కూడా దేవునిగా స్వీకరించినది. నిజదేవుని ఎరిగి ఆయనను అంగీకరించిన లేయ మరల విగ్రహారాధన వైపు మరలలేదు.

గమనించండి లేయ తన కుమారులకు అందరికి తానే పేరుపెట్టినది. షిమ్యోనును కనినప్పుడు నేను ద్వేషింపబడితినన్న సంగతి యెహోవా విన్నాడు గనుక ఇతని కూడ నాకు దయచేసెననుకొని ఆ పేరు పెట్టెను. లేవిని కన్నప్పుడు నా పెనిమిటి నన్ను హత్తుకొని ఉండును అని ఆ పేరు పెట్టినది. యెహోవాను స్తుతించెదను అని నాలుగవ కుమారుని కని యూదా అను పేరు పెట్టెను. లేయ తన కుమారులకు పెట్టిన పేర్లు ఎంత ఆశ్చర్యాన్ని కలిగిస్తాయో. అంతకన్నా ఎక్కువ సంతోషాన్ని కలిగిస్తాయి.

ఆమె పెట్టిన పేర్లలో దేవునికి మహిమ, తన భర్త మీద ప్రేమ ఈ రెండు తప్ప వేరే అర్ధాలు మనకు కనపడవు. ఇశ్శాఖారు, జెబూలూను అను కుమారులు పేర్లను చూస్తే దేవుడు నాకు ప్రతిఫలము ఇచ్చెను అని, దేవుడు నాకు మంచి

బహుమతి నాకు దయచేసేను అని అర్థమిచ్చే పేరులు పెట్టినది. లేయ దేవుని ఎంతో ప్రేమించిన స్త్రీగా ప్రతి విషయములో ఆయనను హెచ్చించినట్టు, ఘనపరచినట్టు చూస్తున్నాము. దేవుని దృష్టి తాను ప్రేమించిన వారి మీద ఎప్పుడు నిలచి ఉంటది, ఆయన మనలను విడువడు ఎడబాయడు అనే వాక్యము ఎంత సత్యము. లేయా ద్వేషింపబడుట యెహోవా దేవుడు చూచి ఆమె గర్భమును అనుగ్రహించినాడు. (ఆది. 29:31) నలుగురు కుమారులను కనిన లేయా కానుపు ఉడిగెను. కానీ దేవుని మహాకృప అపారమైన ప్రేమ లేయా యెడల ఎప్పుడు నిలచి ఉండినది. లేయా తిరిగి దేవుని సన్నిధిలో ప్రార్థించినప్పుడు, దేవుడు లేయా మనవి విని మరల ఆమె గర్భమును తెరచి ఆమెకు సంతానమును అనుగ్రహించెను. లేయా దేవునియందు ఎంత విశ్వాసము కలిగి ఉన్నదో మనకు అర్థమవుతున్నది. ఆశ్చర్యమైన కార్యములు చేయుటలో ఆయన తప్ప వేరే ఎవరు ఉండరు (ఆది. 30:17) ఇశ్శాఖారు, జెబులూను కుమారులను అనుగ్రహించిన దేవుడు, లేయా కానుపు ఉడిగిన తరువాత మరల ఆమెను ఆశీర్వదించిన విధానము ఎంత ఆశ్చర్యము దేవుని కృప ఆయన ప్రేమను మనము పొందుట ఎంతో భాగ్యము. లేయా యూదా ఇరువురు కుమారులు కూడా లేయా గర్భమునుండి పుట్టినవారు. యూదా గోత్రమునుండి యేసు ప్రభువులవారు జన్మించగా, లేవీయులు తమ ప్రజలందరి తరుపున వారి పాపముల కొరకై దేవని సన్నిదిలో యాజకత్వము చేయుట లేఖనముల ద్వారా మనకు తెలుసు. లేయా సౌందర్యవతి కాకపోయిన, జబ్బు కళ్ళు గలది అయినా ఆమె ఎప్పుడైతే తండ్రి మార్గము విడిచి దేవుని మార్గమును ఎంచుకొన్నదో ఆమె జీవితము ఆశీర్వదింపబడిన జీవితముగా మార్చివేసారు పరమ దేవుడు. దేవుని ప్రజలుగా ఎన్నుకోబడిన 12 గోత్రాల ప్రజలు, రూబేను నుండి బెన్యామీను వరకు యాకోబు కుమారులు, లేయా కనిన కుమారులు 6 మంది సగం గోత్రాలు లేయా గర్భమున ముఖ్యముగా దేవుడు ఏర్పాటు చేసికొన్న లేవి, యూదా గోత్రములు లేయ గర్భమున జన్మించడం ఎంత దీవెన, ఆశీర్వాదకరము. లేయా ఆ ఆశీర్వాదమును పొందినది. లేయ అనే పేరు ఇశ్రాయేలీయులలో స్త్రీలను ఆశీర్వాదించ డములో ఒక గొప్ప పేరుగా లేయా పేరును వాడుతున్నట్లు లేఖనములలో చూస్తున్నాము. (రూతు 4:11)

ప్రియమైన దేవుని బిడ్డలారా లేయా ఎంతగా ద్వేషింపబడినదో అంతగా దేవునిచే ఆశీర్వదింపబడినారు. దు:ఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు. అను లేఖనము క్రీస్తు ప్రభువులవారు చెప్పినవి మనము జ్ఞాపకము చేసికొనవలెను (మత్తయి 5:4) ఆయన యందు విశ్వాసము ఉంచువారు ఎన్నడు ఘనహీనులు కారు. ఆయన మనలను తలగా ఉంచుటకే సృష్టించినవారని తెలిసికొనిరి. ఆయన మార్గములో నడుచునట్లు దేవుడు కృప అనుగ్రహించునుగాక.

-బ్రదర్ జాషువా

# ఐగుప్తు నుండి ద్రాక్షవల్లి

ప్రభువునందు ప్రియమైన సహోదర సహోదరీలకు మన ప్రియ ప్రభువును మన రక్షకుడునైన యేసుక్రీస్తు వారి శ్రేష్టమైన నామమున హృదయపూర్వక వందనములు తెలియజేయుచున్నాము. సిలువనీడ అను ఈ పత్రిక ద్వారా మిమ్ములను కలుసుకొనుటకు ప్రభువు నాకు అనుగ్రహించి తన మహా కృపను బట్టి మొదటిగా దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

నేటి మన ధ్యానం కొరకు కీర్తనల గ్రంథము నుండి80వ కీర్తన 8వ వచనమును చదువుకొనెదము. నీవు ఐగుప్తులోనుండి యొక ద్రాక్షావల్లిని తెచ్చితివి. ఈ కీర్తనను ఆసాపు దేవుని ఆత్మ సహాయము వలన లేదా దేవుని ప్రేరేపణ వలన వ్రాశారు. ఎందుకనగా 2వ పేతురు 1:21 ప్రకారము ప్రవచనము మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగదు అని దేవుని వాక్యము మనకు తేటపరచుచున్నది. కావున ఆసాపు కీర్తనను ఇశ్రాయేలీయులు యెహోవా దేవుని కనికరము కొరకు చేయుచున్న ప్రార్థనగా మనము గమనించగలము. ఆసాపు అను పేరునకు సమకూర్పు లేదా సమకూర్చు వాడు అని అర్థం. సమకూర్పు అను పేరు కలిగిన ఆసాపు ఇశ్రాయేలీయుల సమకూర్పు కొరకు ప్రార్థన చేయుచున్నాడు. కీర్తనల గ్రంథములో ఆసాపు కీర్తనలుగా 12 కీర్తనలు గలవు వాటిలో 50, 73, నుండి 83వరకు కీర్తనలు. ఈ కీర్తనలో ఆసాపు ప్రాముఖ్యముగా రెండు సంగతులు మనకు జ్ఞాపకము చేయుచున్నాడు. వాటిలో మొదటిది ఐగుప్తు, రెండవది ద్రాక్షవల్లి.

ఐగుప్తు చీకటికి సూచన, పాపమునకు సూచన, ఎందుకనిన నోవాహు యొక్క కుమారుడైన హాము తన తండ్రి దిసమొలను చూచి తన సహోదరులకు ఆ సంగతిని తెలియజేశాడు. అతని సహోదరులు తమ తండ్రి దిసమొలను వస్త్రముతో కప్పారు. అది గమనించిన వారి తండ్రి హాము చేసిన దానిన బట్టి హామును శపించాడు. ఈ రీతిగా శపింపబడిన హాము కుమారుడే మిశ్రాయీము. మిశ్రాయీమునకు మారుపేరు ఐగుప్తు.

ఐగుప్తు గూర్చి పరిశుద్ధగ్రంథములో 1 యెషయా 19:13లో మూఢభక్తి, 2. యెషయా 30:1-7లో నిష్ప్రయోజనము, 3. యెషయా 30:7లో గప్పాలమారి, 7. యెషయా 36:6లో నలిగిన రెల్లు అని

దేవుడైన యెహోవా తన ప్రవక్తల ద్వారా మన కొరకు వ్రాయించారు. కావున ప్రియమైన సహోదర సహోదరీలకు మరియు చదువరులకు ప్రభువు నామమున హృదయపూర్వకముగా మనవి చేయునది ఏమనగా ఐగుప్తులో నుండి యొక ద్రాక్షవల్లిని తెచ్చితిని అనే ఈ మాట ఐగుప్తు దేవములో నున్న ఇశ్రాయేలీయులకు సూచనగా నున్నట్టు మానవులమైన మనమందరము పాపము అనే ఐగుప్తులో ఉన్నాము. పైన మనము చదివినట్టుగా ఐగుప్తు పాపమునకు నిలయము. అదేరీతిగా కీర్తన 51:5 ప్రకారముమనము పాపములోనే జన్మించినవారము. యోహాను సువార్త 8:4లో ప్రభువైన యేసుక్రీస్తు సెలవిచ్చిన రీతిగా పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడు. రోమా పత్రిక 6:23 ప్రకారము పాపము వలన వచ్చు జీతము మరణము. ప్రకటన 21:8 ప్రకారము అది రెండవ మరణము అందు అగ్ని ఆరదు దాని పురుగు చావదు. అదియే నిత్యానందమునకు ఈ నరకశిక్ష నుండి విడిపించుటకే దేవాది దేవుడే నరావతారిగా ఈ లోకమునకు ఏతెంచి నారు. ఆయనే మన సర్వపాపాలను పరిహరించునిమిత్తమై కలువరి సిలువలో మనకు బదులుగా తాను 1. 2 కొరింథీ 5:21 ప్రకారము పాపముగా చేయ బడినారు. 2. గలతీ 3:13 ప్రకారము మన కొరకు శాపముగా చేయబడినారు. 3. మార్కు 15:28 ప్రకారము అక్రమ కారులలో ఒకనిగా ఎంచబడి అమూల్య మైన, నిర్దోషమైన, నిష్కళంకమైన, పావన రక్తమును చిందించి మన కొరకు మరణించి మృత్యుంజయుడై తిరిగి లేచి పరలోకమునకు ఆరోహణమైనారు. ఆయనే మనలను పాపమునుండి, నరకమునుండి విడిపించుటకు సమర్థుడు.

ప్రియమైన పాఠకులకు మనవి. నీవు పాపములనుండి విడుదల పొందితివా? ఒకవేళ పొందకపోయినట్లయితే ఇదే మిక్కిలి అనుకూలసమయము. ఇదిగో ఇదే రక్షణదినము. హెబ్రీ 2:3 ప్రకారము ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యం చేసినయెడల ఏలాగు తప్పించుకొందువు. కావున నేడే రక్షణ పొందవలసినదిగా ప్రభువు నామమున హృదయపూర్వక బ్రతిమాలు చున్నాము. రక్షణ పొందితివా నీవు ధన్యుడవు, ధన్యురాలవు

రెండవది ద్రాక్షావల్లి తరువాయి సంచికలో ఈ వర్తమానము చదివిన మిమ్ములను ప్రేమతో దేవుడు సమృద్ధిగా దీవించి తన రాకడకై సిద్ధపాటు చేయును గాక. ప్రభువు కృప మీతో నుండును గాక ఆమేన్.

ఎస్తేరు ఒక క్రైస్తవ యౌవనస్తురాలు, ఒకసారి నా వద్దకు వచ్చి పాస్టరుగారు నరకము గురించి నేను యేసును ఎరుగనటువంటి వారికి, కొంతమందికి చెప్పాను , కానీ వారు నమ్మడము లేదు యేసు ప్రభువును గురించి చెప్పినా ఎందుకు అంగీకరించరు అని అడిగింది, అందుకు నేను ఈ విధమగా చెప్పాను, నరకము నిజమే, పరలోకము నిజమే ఇవన్ని పరిశుద్ధ గ్రంధములో వ్రాయబడి ఉన్నాయి ఏదేను తోటను విడచినప్పడు పండు తిన్నప్పడు, ఆదాము హవ్వలు చనిపోలేదు, దాదాపు 900 ఏళ్ళు ఆదాము బ్రతికాడు. కాని యెహోవా దేవుడు ఆదాము హవ్వ ఈ పండు తింటే మీరు చనిపోతరు అని ఎందుకు చెప్పారు . చనిపోవడము అంటే ప్రాణము విడవడము లేక ఆత్మ శరీరము వేరు కావడము అనేది నిజమే, కాని. అన్నిటికన్న ముఖ్యముగా మనము తెలుసుకోవలసింది, మనము గమనించకుండా మరచిపోయేది, ఆదాము హవ్వలు కోల్పోయినది, దేవుని సహవాసము. దేవుని సన్నిధిలో ఉండటము అంటే దేవునిలో ఆయన ఆత్మను కలిగి ఉంటేనే సాధ్యము అప్పడు ఆయన అనుగ్రహించే సంతోషము, ప్రేమ, సమాధనము అన్ని మనకు మన హృదయాలకు కలుగతాయి, అవి లేకుండా ఉంటే, దానివలన ఏడుపే కదా మనకు మిగిలేది, అదే నరకము  మనకు కలిగేవి, ఎందుకంటె అక్కడ దేవుడు ఉండడు ఆయన ఆత్మ ఉండడు.

# చితిసారకపు మ్రాను

పరిశుద్ధగ్రంథములో ఒక్కసారి మాత్రమే వ్రాయబడిన ఈ చితిసారకపు మ్రాను యెహోవా దేవుడు నోవాహుతో ఓడను చేసికొనమని చెప్పినప్పుడు ఈ మ్రానును వాడుమని సెలవిచ్చినారు. ఆ తరువాత మనము ఎక్కడ ఈ మ్రానుగురించి, ఆ చెట్టు గురించి చూడము, ఒకవేళ ఈ చెట్టు నోవాహు కాలములో వచ్చిన జలప్రళయము తరువాత మళ్ళీ భూమి మీద పెరగలేదేమో. ఈ మ్రాను బహుశా చాలా దృఢమైనదై యుండాలి. అంత పెద్ద ఓడ అన్ని జంతువులు, అందులో ఉన్నన్ని రోజులు ఓడకు ఏమీ కాలేదు, అంత వర్షం కురిసినా ఆ ఓడకు ఏమీ కాలేదు. అందులో ఉన్న వారిని కాపాడునట్లు యెహోవా దేవుడు ముందుగానే నోవాహునకు ఈ మ్రాను గూర్చి చెప్పినారు. ఈ భూమిని నాశనము చేసాక, తిరిగి జీవించబోయే మానవాళి, జంతు ప్రాణులకు రక్షణగా ఈ ఓడను చూస్తున్నాము.

ఐనోను ప్రార్ధనా మందిరము

ప్లాట్ నెం. 469, సెక్రటేరియట్ హిల్స్, (డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్ కాలనీ), నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము. ఇండియా